క్లుప్తంగా

27న ఇంటర్ ప్రవేశాలకు స్పాట్ కౌన్సెలింగ్

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ఈ నెల 27న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్న ట్లు కళాశాల ప్రిన్సిపాల్ శారద గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్హులైన విద్యార్థులు పదవ తరగతి మార్కుల మెమో, కులం, ఆదా య ధృవీకరణ పత్రాలతో హాజరు కావాలన్నారు.

బీజేవైఎం ఆధ్వర్యంలో కాగడాల ర్యాలీ

భువనగిరి : భువనగిరి పట్టణంలో బీజేవైఎం ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్‌ను పురస్కరించుకుని గురువారం రాత్రి కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన అమర జవానుల చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పట్నం కపిల్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా,మహమూద్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

వలిగొండ : మండలంలోని గురునాథపెల్లి కత్వ నుంచి వేములకొండ చెరువు వరకు గల కాల్వలో పేరుకుపోయిన గుర్రపుడెక్కను తన సొంత డబ్బులు ఖర్చు చేసి తీసివేయించడంపై హర్షం వ్యక్తం చేస్తూ గురువారం వేములకొండ గ్రామంలోని అంబేద్కర్ చౌరాస్తా వద్ద ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సామ రాం రెడ్డి, ఎస్ కె రసూల్, పులిపలుపుల రాములు, వెంకటేశం, కేశిరెడ్డి నీరజా వెంకటేశ్వర్ రెడ్డి, పొలగాని యాదయ్య, చెక్క సత్తయ్య, ఎనుగుల నర్సింహా, కాడిగలక రవి, ఆకుల లలిత, కాదిగళ్ల సునీత, బుంగ మణెమ్మ, సువర్ణ పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'శిక్షా సప్తాహ్'

రామన్నపేట : మండలంలోని జనంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వ నిర్వహించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విజయమాధవి, ఉపాధ్యాయులు సీహెచ్ మట్టారెడ్డి, ఆనందరావు, జి.నర్సింహ, బాసరాజు యాదగిరి, కె.భాస్కరాచారి, ఆర్.శంకర్, టి.జాన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం శిక్షా సప్తాహ్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు డి. వెంకన్న, స్వామి, రవి, వరప్రసాద్, శ్రీనువాసచారి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసం పీఆర్‌టీయూ కృషి

రాజాపేట : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కా రం కోసం పీఆర్‌టీయూ కృషి చేస్తుందని ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శులు దర్శి ధర్మారావు, వెంకటయ్య అన్నారు. గురువారం మండలంలోని పారుపల్లి గ్రామంలో పీఆర్‌టీయూ టీఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి సభ్యత్వం అందజేశారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మంద సోమరాజు, సంపతి సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు జాలిగామ రాంమోహన్‌రావు , కోమటిరెడ్డి నర్సింహ రెడ్డి, మోటె సత్తయ్య, కిషోర్, శివకుమార్, కెఆర్.మాధవరెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్య, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : ఈ నెల 27, 28 తేదీల్లో రామన్నపేటలో నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా విద్య, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవనంలో మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల జనరల్ బాడీ సమావేశం ఊదరి రామచంద్ర అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో బట్టు కొండయ్య యాదగిరి వరమ్మ శాంతమ్మ నిర్మల పద్మ పాల్గొన్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సంస్థాన్ నారాయణపురం: తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని నల్గొండ సౌత్ సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ ఎస్. రమేష్ అన్నారు. గురువారం మండలంలోని జనగామ గ్రామంలో పోస్టల్ కమ్యూనిటీ అభివృద్ధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఓ ఉమారాణి, ఏఈఓ అరుణ, సబ్ పోస్ట్ మాస్టర్ వడ్డేపల్లి వెంకటేశం, కొర్ర కృష్ణ, పొన్నం భాస్కర్, రామస్వామి, కృష్ణారెడి, లోడే యాదయ్య పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

వలిగొండ : రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని అనురాధ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీఏసీఎస్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ తో పాటు రశీదు పుస్తకాలు, రికార్డులు, రుణమాఫీ లబ్ధిదారుల వివరాలను పరిశీలించారు. రైతు వేదికలో రైతు బీమా నూతన దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం పహిల్వాన్‌పూర్ గ్రామంలో రుణమాఫీ పొందిన లబ్ధిదారులతో మాట్లాడారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజనీదేవి, ఏఈఓలు శృతి, మహేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మురుగు, బురదతో అవస్థలు

- పారిశుధ్యం అస్తవ్యస్తంగా ఉంది
- పందులు, దోమలను అరికట్టాలి
- తాగునీరు సరిగా సరఫరా కావడం లేదు

'సాక్షి' ఫోన్ ఇన్ ద్వారా సమస్యలు విన్నవించిన చౌటుప్పల్ ప్రజలు



ఫోన్‌లో ప్రజల సమస్యలు వింటున్న మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో డ్రెయినేజీలు, సీసీ రోడ్లు సరిగా లేవు. మురుగు నీరు, బురదతో అవస్థలు పడుతున్నాం. నివాసగృహాల మధ్య మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. దోమల వ్యాప్తి, పందుల బెడద పెరిగింది. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలకు శాశ్వతమైన పరిష్కారం చూపించాలని చౌటుప్పల్ ప్రజలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరనాయక్‌కు సమస్యలను ఏకరువు పెట్టారు. మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలపై గురువారం సాక్షి నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను మున్సిపల్ కమిషనర్ వివరించారు. .

ప్రశ్న : కాలనీలో డ్రెయినేజీలు లేకపోవడంతో మరుగునీరంతా ఇళ్ల మధ్య నిలుస్తుంది.

–నర్సింహ, కాటమయ్య కాలనీ

కమిషనర్ : కొత్తగా డ్రెయినేజీ నిర్మాణం చేయాల్సి ఉంది. అంచనాలు రూపొందిస్తాం.

ప్రశ్న : 11 వార్డులోని కాలనీల్లో ఓపెన్ ప్లాట్లు, వీధుల్లో కంపచెట్లు, పిచ్చిచెట్లు పెరగడంతో పాములు, కీటకాలు వస్తున్నాయి.

–ఎదగాని శ్రీనివాస్, బడుగు కృష్ణ,విద్యానగర్

కమిషనర్ : మున్సిపల్ కార్మికులను పంపించి కంపచెట్లు, పిచ్చి మొక్కలను తొలగిస్తాం.

ప్రశ్న : మార్కండేయనగర్ నుంచి వలిగొండ రోడ్డు వరకు రోడ్డు నిర్మాణం కోసం కంకర పోసి వదిలేశారు. త్వరగా పనులు పూర్తి చేయాలి.

– ముత్యాల భూపాల్‌రెడ్డి, మార్కండేయనగర్

కమిషనర్ : రోడ్డును 33 ఫీట్ల వెడల్పు విస్తరిస్తున్నాం. కొన్ని ప్రాంతాల్లో రోడ్డు ఆక్రమణకు గురైంది. ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశాం.త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.

ప్రశ్న : చెత్త సేకరించే వ్యక్తులు డబ్బులు వసూలు చేస్తున్నారు. రూ.60రూపాయలు తీసుకోవాల్సి ఉండగా 100 తీసుకుంటున్నారు. చర్యలు తీసుకోవాలి.

– జశ్వంత్‌రెడ్డి, అంజిరెడ్డి టాకీస్ దగ్గర, రత్నానగర్

కమిషనర్ : ప్రతి మూడేళ్లకోసారి ధరలు పెరుగుతాయి. చెత్తను సేకరించే వ్యక్తులను పి లిపించి మాట్లాడి అధిక ధరల సమస్యను పరిష్కరిస్తా.

ప్రశ్న : నీటి సమస్యతో చాలా అవస్థలు పడుతున్నాం. ట్యాంకర్ సరఫరా సక్రమంగా జరగడం లేదు. 15రోజుల క్రితం ట్యాంకర్ వచ్చింది. మళ్లీ ఇప్పటి వరకు రాలేదు. సరిపడా నీటి సరఫరా చేయించండి.

– నర్సింహ, 17వ వార్డు రత్నానగర్

కమిషనర్ : ప్రతి రోజు ట్యాంకర్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటాం. ప్రతి ఇంటికి సరిపడా నీరు అందేలా చూస్తా.

ప్రశ్న : 14వ వార్డు పరిధిలోని ఈఎస్‌ఐ ఆస్పత్రి పక్కన ఉన్న రోడ్డు మధ్యలో నీరు నిలుస్తుంది. నీరు నిల్వకుండా మట్టిపోయించాలి.

– గుత్తా శ్రీనివాస్‌రెడ్డి, ఈఎస్‌ఐ ఆస్పత్రి ఏరియా

కమిషనర్ : తక్షణమే తమ సిబ్బందిని అక్కడికి పంపించి గుంత ఉన్న ప్రాంతంలో మట్టిని పోయిస్తా.

ప్రశ్న : తమ ప్రాంతంలో విద్యుత్ స్తంబాలు సరిపడా లేవు. దీంతో కనెక్షన్ తీసుకోవాలంటే అవస్థలు పడాల్సి వస్తుంది. విద్యుత్ స్తంబాలు ఇప్పించాలి. డ్రైనేజీ సౌకర్యం కల్పించాలి.

– వనం యాదగిరి, 16వ వార్డు

కమిషనర్ : విద్యుత్ కనెక్షన్లకు ఇబ్బంది లేకుండా స్తంబాలను ఇప్పిస్తాం. అదే విధంగా డ్రెయినేజీ నిర్మాణానికి ముందుగా ఎస్టిమేషన్ వేయిస్తా.

ప్రశ్న : తమ కాలనీలోని మురుగుకాలువ ద్వారా నీరు సాఫీగా ముందుకు వెళ్లడంలేదు. దీంతో దుర్గంధంతోపాటు పందులు, దోమల వ్యాప్తి పెరుగుతుంది. మురుగునీరు సాఫీగా వెళ్లేలా చూడాలి.

– రమాదేవి, ఈఎస్‌ఐ ఆసుపత్రిరోడ్, 14వ వార్డు

కమిషనర్ : ఈ సమస్యను ఇప్పటికే గుర్తించాం. అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణం కోసం ప్రక్రియ నడుస్తోంది. ప్రస్తుతం టెండర్ దశలో ఉంది.

ప్రశ్న : మా కాలనీలో విపరీతమైన కంపచెట్లు ఉన్నాయి. దోమల వ్యాప్తి పెరిగి ఇబ్బందిగా మారింది. సమస్యను పరిష్కరించాలి.

– నవ్య, పద్మశాలికాలనీ, 20వ వార్డు

కమిషనర్ : మున్సిపాలిటీ సిబ్బందిని అక్కడికి పంపించి సమస్యను పరిష్కరిస్తాం.

ప్రశ్న : తమ నివాస గృహాల ప్రాంతంలో డ్రెయినేజీ లేకపోవడంతో మురుగునీరంతా ఇళ్ల మధ్య నిలుస్తుంది. దోమలు విపరీతంగా వ్యాపిస్తున్నాయి. సమస్యను పరిష్కరించాలి.

–లింగారెడ్డి, పార్కు స్థలం దగ్గర, 14వ వార్డు

కమిషనర్ : ఈ సమస్యను ఇప్పటికే పరిశీలించాం. డ్రెయినేజీ నిర్మాణ విషయమై పరిశీలన చేస్తున్నాం.

ప్రశ్న : తంగడపల్లి రోడ్‌లో కుక్కలు విపరీతంగా ఉన్నాయి. భయటకు వెళ్లాలంటేనే భయమేస్తుంది.

–కాసోజు సత్యనారాయణచారి, తంగడపల్లిరోడ్

కమిషనర్ : కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయాల్సి ఉంది.

ప్రశ్న : తంగడపల్లిలోని ఇంద్రపాల ముత్యాలమ్మ దేవాలయం వద్ద ఉన్న బ్రిడ్జి క్రింద మురుగునీరు సాఫీగా వెళ్లకుండా అక్కడే నిలుస్తుంది. మురుగు నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలి.

–ముటుకుల్లోజు రాఘవ, 6వ వార్డు

కమిషనర్ : ఇటీవలనే కాలువను శుభ్రం చేయించాం. మురుగునీరు బ్రిడ్జి కింద నిల్వకుండా ఉండే విధంగా కాలువను ఎత్తు పెంచేందుకు ఆ ప్రాంతంలో మట్టిని పోయిస్తాను.

ప్రశ్న : ఇంటింటికీ నీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన ట్యాంకర్ ద్వారా ఇంటికి కేవలం రెండు డ్రమ్ములు మాత్రమే పోస్తున్నారు. ఐదు డ్రమ్ములు పోయాలని కోరుతున్నాం.

–టి.మురళీకృష్ణ, 18వ వార్డు

కమిషనర్ : ట్యాంకర్ ట్రిప్పులను పెంచుతాం. ఇబ్బంది లేకుండా నీటిని సరఫరా చేయిస్తాం.

ప్రశ్న : బీసీ కాలనీలో గత కొన్నేళ్ల క్రితం చేపట్టిన కమ్యూనిటీ భవనం నిర్మాణ పనులు పూర్తి చేయించి భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలి.

–పోలోజు భాస్కర్‌చారి, బీసీకాలనీ

కమిషనర్ : నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తా.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భువనగిరిటౌన్ : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మున్సిపల్ మాజీ బర్రె జహంగీర్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు నిధులు కేటాయించకపోవడాన్ని ఖండిస్తూ గురువారం పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటాన్ని దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంపై వివక్ష చూపడం బాధకరమన్నారు. గత పదేళ్లుగా తెలంగాణ రాష్ట్రం ఆగమైంది. రాష్ట్ర అభివద్ధి కోసం నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిసార్లు కేంద్రానికి మొర పెట్టుకున్నా పెడచెవిన పెట్టిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాష్ట్ర ప్రభుత్వ నిధులతో జిల్లాలో అభివద్ధి పనులు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి పిట్టల బాలరాజ్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట గిరీష్ గౌడ్, హీరేకార్ శ్రీనివాస్, డాకూరి ప్రకాష్, గ్యాస్ చిన్న, కొల్లూరి రాజు,కాకునూరి మహేందర్, చారి,సిరిపంగ చందు,ఉపేందర్, ఏండి సైఫ్, రాజు, మహంకాళి సురేష్, నాకోటి రాము పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాసుపుస్తకాలు ఇవ్వాలి



మాట్లాడుతున్న కొండమడుగు నర్సింహ

భువనగిరి రూరల్ : మండలంలోని హన్మపురం గ్రామంలో సర్వే నంబర్ 7లోని 15 ఎకరాల్లో దళితులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసుపుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం గ్రామంలోని సర్వే నంబర్ 7లోని ప్రభుత్వ భూమిని సింగిల్‌విండో డైరెక్టర్ దయ్యాల నర్సింహతో కలిసి పరిశీలించారు. అనంతరం పట్టాదారు పాస్‌పుస్తకాల సాధన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బిచ్చాల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా ముదుగుల రాజు, గౌవర అధ్యక్షులుగా ముడుగుల అంజయ్య, ఉపాధ్యక్షులుగా బండారి రాంచంద్రు, సహాయ కార్యదర్శిగా చందుపట్ల మంగయ్య, కార్యవర్గ సభ్యులుగా బిచ్చాల మైసయ్య, ముడుగుల వెంకటయ్య, బాల్ నర్సింహ, జీవన్ రావు, పరుశ రాములు, పొట్ట జగన్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముడుగుల బాలరాజు, బాల్‌నర్సింహ, మైసయ్య, వెంకన్న, భిక్షపతి, రమేష్, నరసయ్య, మైసయ్య, కొండల్, ప్రభాకర్, ఉప్పలయ్య, మహేష్, వెంకన్న, భిక్షపతి, రమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రింటెడ్ చీరలను అరికట్టాలి

ఆలేరురూరల్ : ప్రింటెడ్ చీరలను అరికట్టి.. చేనేత వస్త్రాలకు భద్రత కల్పించాలని చేనేత వస్త్రాల సంఘం, పద్మశాలీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆలేరు పట్టణ కేంద్రంలో ప్రింటింగ్ చీరెలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం ర్యాలీ నిర్వహించారు. కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహానికి పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రింటింగ్ చీరలతో చేనేత కార్మికులు ఉపాధి కోల్పోతున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి 1986 చట్టం ప్రకారం ప్రింటింగ్ చీరలను నిలిపివేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు పాసికంటి శ్రీనివాస్, పద్మశాలీ సంఘం నాయకులు చింతకింది మల్లేషం, బేతి రాములు, బింగి నర్సింహులు, సుదర్శన్, బడుగు జాహంగీర్, అడెపు బాలస్వామి, అశోక్, శ్రీనివాస్, సంతోష్, వెంకటాచలం, యాదగిరి, పాండు, వెంకటేష్, చంద్రమౌళి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



భువనగిరిటౌన్ : రోడ్డుపై నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

చౌటుప్పల్ : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మందోళ్లగూడెం, తూర్పుగూడెం, సింగరాయచెరువు గ్రామాల్లో గురువారం సీపీఎం పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చెన్నబోయిన వెంకటేశం, నాయకులు కొండె శ్రీశైలం, ఇట్టబోయిన శేఖర్, కొండె అంజయ్య, నూనె సాలయ్య, వెంకటేశం, లింగస్వామి, బుచ్చిరెడ్డి, పరమేష్, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, రాజమల్లయ్య, వెంకట్‌రెడ్డి, ఉస్మాన్, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం చేపట్టిన పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపాలిటీలోని పలు సమస్యలపై కమిషనర్ సి.శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, పట్టణ కార్యదర్శి కూరపాటి రాములు, అంజయ్య, నర్సింహ, గుండు లక్ష్మి, అంజమ్మ, సావిత్రి, తాయారు, శోభ పాల్గొన్నారు.

గుంతల రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో గుంతలమయంగా మారిని రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సీపీఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని జగదేవ్‌పూర్ రోడ్డు బ్రిడ్జిపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని సీపీఎం ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు వనం రాజు, బందెల ఎల్లయ్య, వల్దాస్ అంజయ్య చింతల శివ, ఈర్ల రాహుల్ రాంబాబు పాల్గొన్నారు.

జీఓ నం.50ను వెంటనే రద్దుచేయాలి



కోర్టు ఎదుట బైఠాయించిన న్యాయవాదులు

చౌటుప్పల్ : చౌటుప్పల్ కేంద్రంగా ఏర్పాటు చేయాల్సిన సబ్‌కోర్టును రామన్నపేటకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నం.50ను వెంటనే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. జీఓను రద్దు చేసి చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు చేపట్టిన నిరసన గురువారం కొనసాగింది. నిరసనలో భాగంగా న్యాయవాదులు కోర్టు ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, ట్రెజరర్ పి.మహిపాల్‌రెడ్డి, సభ్యులు జె.శేఖర్, జె.శ్రీశైలం, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, తడక మోహన్, వెంకటాచలపతి, పిట్టల భిక్షమయ్య, నర్సింహ రెడ్డి, బడుగు శ్రీకాంత్, శ్రీశైలం, పరమేష్, ఖయ్యూంపాష, రాఘవేంద్ర, సత్యనారాయణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లోనే సబ్ కోర్టు ఏర్పాటు చేయాలి

చౌటుప్పల్ : చౌటుప్పల్‌లోనే సబ్ కోర్టు ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎండీ పాష డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలోని రంగారెడ్డి స్మారక భవనంలో గురువారం గోపగోని లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన ఆ పార్టీ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సమావేశంలో పట్టణ కార్యదర్శి బండారు నర్సింహ, ఆకుల ధర్మయ్య, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

జూనియర్ కళాశాల మైదానం పరిశీలన

భువనగిరిటౌన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని గురువారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పరిశీలించారు. కళాశాల మైదానాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

ఆత్మకూరు(ఎం): మండలంలోని కప్రాయపల్లిలో అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం అమ్మమాట–అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడి కేంద్రంలో సామూహిక అక్షరభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ మోత్కూరు ప్రాజెక్టు సూపర్ వైజర్ జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ బొట్టు లలిత, ఏఎన్‌ఎం అశ్విని తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ పంపిణీ

బీబీనగర్:మండలంలోని పడమటిసోమారం, మక్తా అనంతారం ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం సన్ రైస్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షూ, టై, బెల్ట్‌లు పంపిణీ చేశారు. మండలంలోని గూడూరులోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులకు జీసీఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో షూ పంపిణీ చేశారు. అనంతరం ప్రతిభ పురస్కారాలకు రూ. 60వేల నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఆల్వా వీరారెడ్డి,మహేంద్రారెడ్డి, సుందర్‌రావు, శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలి

మోత్కూరు : విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఇమ్పాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్ మోటివేషనల్ స్పీకర్ గూడూరు అంజిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని బుజిలాపురం, దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇమ్ప్యాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాలకూరి రమేష్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, వెంకటేష్, నర్సింహ రెడ్డి పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని మహాత్మా యికాలనీలో గురువారం డ్రగ్స్ వాడకం వల్లే కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం డ్రగ్స్ నిరోధ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డి , ఏఎస్‌ఐ సైదిరెడ్డి, శ్రీనివాస్, యు. శ్రీను, డీ. రాజశేఖర్, ఎ. వినోద్‌కుమార్, వెంకటేశ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక రుణాలను పంట రుణాలుగా మార్చుకోవాలి

మోత్కూరు : మోత్కూరు నాగార్జున రైతు సేవా సహకార సంఘంలో దీర్ఘకాలిక రుణాలు తీసుకుని ఇప్పటి వరకు చెల్లించని రైతులు ఆ రుణాలను పంట రుణాల కింద మార్చుకోవాలని సహకార సంఘం చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు కోరారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సహకార సంఘం కల్పిస్తున్న ఆయన వెంట సంఘం కార్యదర్శి కె.వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం



సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో భువనగిరి నియోజకవర్గ అభివృద్ధికి ఎలాంటి నిధులు కేటాయించకపోవడంపై బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక వినాయక చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ, నాయకులు జనగాం నర్సింహ్మాచారి, నల్లమాస వెంకటేశ్వర్లు, మేడి కోటేష్, కోల్లోజు సతీష్,మల్లీక, సంతోష్, రాజు, పట్నం దిలీఫ్, రమేష్ పాల్గొన్నారు.

ఆడ పిల్లలు అన్నిరంగాల్లో ముందుండాలి



మోటకొండూర్: విద్యార్థినులకు క్రీడా సామగ్రి అందిస్తున్న హర్ష

ఆత్మకూరు(ఎం): ఆడ పిల్లలు అన్నిరంగాల్లో ముందుండాలని బాలికల శిశు అభివృద్ధి జిల్లా అధికారి రాధ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని కేజీబీవీలో జిల్లా మహిళా శిశు వికలాంగుల వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో–బేటి పడావో కార్యక్రమంలో భాగంగా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం హర్ష, భార్గవి, మనీషా, ప్రత్యేక అధికారి ఎం. పద్మ పాల్గొన్నారు.

మోటకొండూర్: ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా మహిళా సాధికారత కేంద్రం మిషన్ కో–ఆర్డినేటర్ హర్ష అన్నారు. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు క్రీడా సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో భార్గవి, మణిషా, ప్రిన్సిపాల్ జ్యోతి, నవనీత తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం నిల్వలో జాగ్రత్తలు తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న జ్యోతి

భువనగిరి రూరల్ : ధాన్యం నిల్వలో జాగ్రత్తలు తప్పనిసరి పాటించాలని ఎన్ఐపీహెచ్‌ఎం (నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాంట్ హెల్త్ మేనేజ్‌మెంట్) సహాయ సంచాలకులు డాక్టర్ పి.జ్యోతి అన్నారు. జాతీయ మొక్కలు ఆరోగ్య నివారణ విభాగం రాజేంద్రనగర్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విద్యాలయం ఏరువాక కేంద్రం, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని ముత్తిరెడ్డిగూడెం రైతు వేదికలో వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ, గిడ్డంగులు, నిల్వ ధాన్యంపై రుణాలు అనే అంశంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలోఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త అనీల్ కుమార్, సేద్యవిభాగం శాస్త్రవేత్త కె.మమత , ఏఓ ఎస్.పావని, మల్లయ్య, ఏఈఓ వెంకటేష్, ఎం.వేణు, రాంపల్లి కృష్ణ, మందడి సిద్దారెడ్డి, జనార్ధన్, పురుషోత్తం రెడ్డి, దుర్గపతి ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

గుడుంబా తయారీ కేంద్రాలపై పోలీసుల దాడులు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కొర్రతండా, బోటిమీదితండా, కడపగండితండా పరిధిలోని వ్యవసాయ బావుల వద్ద ఏర్పాటు చేసిన గుడుంబా తయారీ కేంద్రాలపై గురువారం ఎక్సైజ్, ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, పోలీస్ శాఖలు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. తయారీ కేంద్రాల వద్ద 10కేజీల బెల్లం, 400లీటర్లు బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి గుడుంబా తయారు చేస్తున్న కొర్ర దశరథ, కరంటోత్ జాను, వాంకుడోతు శ్రీనులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అనంతరం తండాలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. దాడుల్లో ఎక్సైజ్ సీఐ బాలజీనాయక్, ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సీఐ రామకృష్ణ, ఎస్‌ఐ శంకర్, స్థానిక ఎస్‌ఐ జగన్, ఖయ్యూం , నరేష్, లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

ఆలేరురూరల్ : అసెంబ్లీ సమావేశాల్లోనే ఆలేరును రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని రెవెన్యూ డివిజన్ పోరాట సాధన కమిటీ కన్వీనర్ పసుపునూరి వీరేశం అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం భవనంలో గురువారం అఖిలపక్ష కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కోకన్వీనర్ రాచకొండ జనార్ధన్, చెక్క వెంకటేష్, కెమిడి ఉప్పలయ్య, కళ్లెపు అడివయ్య, పంగ రవి, నంద గణేష్, బాంబె రావి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రూ.కోటిన్నర అప్పలు చేసి ఉడాయించిన అన్నదమ్ములు

వలిగొండ : గ్రామస్తుల వద్ద భారీగా అప్పులు చేసి అన్నదమ్ములు ఉడాయించిన ఘటన మండలంలంలోని గొల్నెపల్లిలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గొల్నెపల్లికి చెందిన కొర్లపెల్లి వెంకటేశ్వర్లు, కొర్లపెల్లి ప్రశాంత్, కొర్లపెల్లి అనిల్ కుమార్ ముగ్గురు అన్నదమ్ములు. కాగా వీరిలో వెంకటేశ్వర్లు, ప్రశాంత్ లు గ్రామంలోనే ఉంటూ కిరాణా షాపులు నడిపిస్తున్నారు. అనిల్ కుమార్ నల్లగొండలోని ఓ ప్రయివేటు బ్యాంకు ఉద్యోగం చేసుకుంటు న్నాడు. వీరంతా గ్రామస్తుల వద్ద సుమారుగా రూ.కోటిన్నర అప్పులు చేసి ఇటీవల పారిపోయారు. గ్రామస్తులు, పలువురు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ మహేందర్ లాల్ తెలిపారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

భూదాన్‌పోచంపల్లి : పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్ అన్నారు. గురువారం పట్టణకేంద్రంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వీరారెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ బాత్క లింగస్వామి, కౌన్సిలర్ సామల మల్లారెడ్డి, కుడికాల బలరాం, ఏఈ శ్రీరాములు పాల్గొన్నారు.

బడ్జెట్ వాయిస్

విద్యారంగంపై నిర్లక్ష్యం



బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసింది. ఓటాన్ అకౌంట్లో కేటాయింపుల కంటే తక్కువ కేటాయించింది. మేనిఫెస్టోలో పెట్టిన విధంగా మోడల్, ఇంటర్నేషనల్ స్కూళ్ల ఏర్పాటుకు నిధులు కేటాయించ లేదు. నియోజకవరానికి ఒక డిగ్రీ కళాశాల, మండలానికో జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని చెప్పి విస్మరించారు.

– జక్కి నగేష్, బీఆర్ఎస్‌వీ జిల్లా ప్రధాన కార్యదర్శి

విద్యారంగానికి అన్యాయం



తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగింది. విద్యారంగానికి కేవలం రూ. 21,292 కోట్లు (7.3%)మాత్రమే కేటాయించడం దారుణం. గత ప్రభుత్వ ఆనవాయితీని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించింది. విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చి 7.3 శాతం కేటాయించారు విద్యారంగం పై ప్రత్యేక దృష్టి పెట్టి నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నాం.

– ఉప్పుల శాంతి కుమార్, ఏఐఎస్ఎఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, భువనగిరి

రైతులను విస్మరించిన కాంగ్రెస్



బడ్జెట్‌లో రైతాంగానికి నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మరించింది. బడ్జెట్ అంతా అభూత కల్పన, అంకెల గారడి, ఆర్భాటం తప్పా అందులో ఏమీ లేదన్నారు. పంటపెట్టుబడి సాయానికి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు చేయలేదు.

– కె.యాకూబ్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, మోత్కూరు

మహిళా సంక్షేమాన్ని విస్మరించిన కేంద్రం



మాట్లాడుతున్న బండి జంగమ్మ

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో మహిళల సంక్షేమానికి ఎలాంటి నిధులు కేటాయించకుండా మహిళలను విస్మరించిందని మహిళా సమాఖ్య ప్రధాన కార్యదర్శి బండి జంగమ్మ ఆరోపించారు. గురువారం జిల్లా మహిళా సమాఖ్య విస్తృత సమితి సమావేశాన్ని జిల్లా అధ్యక్షురాలు సోమన సబిత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మహిళా సంఘాలకు అధికంగా రుణాలు ఇవ్వడానికి కేంద్రం ప్రభుత్వం రాష్ట్రానికి అధిక బడ్జెట్ ఇవ్వాలన్నారు. సమావేశంలో గుర్రం రాజమణి, మోటూరి జానమ్మ, వడ్లకొండ భారతమ్మ, మునుకుంట్ల నరసమ్మ, కందుల లింగమ్మ, ఆరే పుష్ప, మునునూరి పూజిత, బైకాని పద్మ, చిప్పల జయమ్మ, పాక సత్తెమ్మ, తుమ్మల జ్యోతి, సరళ, మద్దూరి భాగ్యమ్మ, దండు శాంతమ్మ, మౌనిక ఉన్నారు.